డీఈవోపై చర్యలు తీసుకోవాలి

జనగామ చౌరస్తా, జనవరి 30 : జనగామ డీఈవోపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరుప్పుల మండలంలోని బాలయేసు స్కూల్ యాజమాన్యానికి తొత్తుగా వ్యవహరిస్తూ వారిపై చర్యలు తీసుకోవడంలో డీఈవో విఫలమయ్యారని పేర్కొన్నారు. సదరు పాఠశాల యాజమాన్యం అనుభవం లేని డ్రైవర్లతో స్కూల్ బస్సులను నడిపిస్తూ విద్యార్థుల మరణాలకు కారణమవుతోందని ఆరోపించారు. జిల్లా రవాణాశాఖ అధికారి కూడా తమ ఫిర్యాదుపై ఎలాంటి విచారణ జరుపకుండా డ్రైవర్లకు అవగాహన కల్పించి, చేతులు దులుపుకున్నారని ఆరోపించారు.

స్కూల్‌కు ఫిల్టర్ అందజేస్తున్న హెచ్ఎం

వాటర్ ఫిల్టర్ అందజేత

బచ్చన్నపేట, జనవరి 30 : మండలంలోని బండనాగారం గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలకు హెచ్ఎం హేమారాణి భర్త కొండల్‌రెడ్డి సుమారు రూ.35వేల విలువైన వాటర్ ఫిల్టర్, ప్రింటర్‌ను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సిద్ధయ్య, సంపత్ కుమార్, శ్వేత, వాసంతి, బాలలక్ష్మి పాల్గొన్నారు.

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT: HYDERABAD

C. R.P No. 3582 of 2024

Between:
Smt Varre Andalu W/o Late Parsharamulu and others ...Petitioners
AND
Rachakonda Seenu S/o Late Lakshmikantam and another ...Respondents

To,
Rachakonda Seenu S/o Late Lakshmikantam, Age: 38yrs, Occ: Driver of the Crime Vehicle, R/o H.No.3-3-48, Near St.Mary's School, Nehru Road, Kurumuwada Nagar, Jangaon District-506167.

Take notice that the Revision petitioners had approached this Hon'ble High Court aggrieved by the order passed in dated 15.10.2024 in O.P S.R .No.2244 of 2024 on the file of Hon'ble Chairman Motor Accident Claims Tribunal-cum- Principal District Judge, Jangaon and that the Hon'ble Court ordered the substitute service petition filed and ordered to pulish the same in newspaper and posted the matter to 14.02.2025 and hence, you are directed to appear in the Hon'ble High Court through advocate or person failing which the matter will be decided as per the record.

Sd/- **BADDAM ARAVIND REDDY** Advocate, Flat No:503 Saraswathi white oaks, 6-3-339, New bhoiguda, Secundrabad-500003

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **JANIMIYA MOHAMMAD** S/o **MOHAMMAD SAHEB HUSSAIN,** Age: 38, Occu : Coolie, R/o, H.No. 5-7-113, Lashkar Bazar, Near Gayatri Bank, Hanumakonda Mdl, Hanumakonda Dist. T.G. Changed my daughter name as **GOUSIYAA MOHAMMAD** instead of **MOHAMMAD GOUSIYAA** for all purposes.

CHANGE OF NAME

*I, FAZULATH BEGUM (Old Name) R/o. H.No. 14-8-101, Nizampura, Charbouli, Warangal City & Dist-506002. Telangana State, have Changed my name from FAZULATH BEGUM to **FAZEELATH FATHIMA** (New Name) W/o.**MUZAFFAR HUSSAIN K.**

NTW-6548

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

పాలకుర్తి : గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

రఘునాథపల్లి : మండల కేంద్రంలో..

దేవరుప్పుల : సీతారాంపురంలో

'420' పాలనపై నిరసనల వెల్లువ

- గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేసిన బీఆర్ఎస్ శ్రేణులు
- జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు
- హామీల అమలులో రేవంత్ సర్కార్ విఫలంపై ఆగ్రహం

జనగామ చౌరస్తా : పట్టణంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొడకండ్ల : వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

స్టేషన్ ఘన్‌పూర్/జనగామ చౌరస్తా/పాలకుర్తి/దేవరుప్పుల/కొడకండ్ల/జఫర్‌గఢ్/రఘునాథపల్లి, జనవరి 30 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ 420 పాలనపై నిరసనలు వెల్లువెత్తాయి. అసమర్థ ప్రభుత్వం కళ్లు తెరిపించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు గురువారం గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే రాజయ్య నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 420 రోజులు గడుస్తున్నప్పటికీ వాటిని నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలో ప్రజా వంచక పాలన నడుస్తోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా సీఎం కలలోకి స్వర్గీయ ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వచ్చి జ్ఞానోదయం కల్పించాలన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలను కూడా సీఎం నెరవేర్చలేక పోయారన్నారు. విధి విధానాలు లేకుండా పథకాలను అమలు చేస్తూ లబ్ధిదారులను మోసం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, కుడా మాజీ డైరెక్టర్ కుమార్, మాజీ జడ్పీటీసీ రవి, మాజీ సర్పంచ్ సురేశ్‌కుమార్, కనకం గణేశ్, లకావత్ చిరంజీవి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పార్శి రంగారావు, కుంభం కుమార్, గుండె రంజిత్, రాజన్ బాబు, బంగ్లా శ్రీను, గోవిందు అశోక్, మునిగల రాజు, ఒగ్గు రాజు, హీరా సింగ్, నాగపురి పావని పాల్గొన్నారు. అలాగే, జనగామ పట్టణంలో గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళుల్పించారు. అనంతరం కేటీఆర్ పిలుపు మేరకు గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి కాంగ్రెస్ పాలపై నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్లు పోకల జమున, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పగిడిపాటి సుధా సుగుణాకర్‌రాజు, పేర్ని స్వరూప, కమలమ్మ, ముస్త్యాల దయాకర్, నాయకులు గుర్రం నాగరాజు, జూకంటి శ్రీశైలం, ఉల్లెంగుల నర్సింగ్, ఉల్లెంగుల సందీప్, ప్రవీణ్, మసిఉర్ రెహ్మాన్, యాకుబ్ పాషా పాల్గొన్నారు. పాలకుర్తిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల ఆశోక్‌రెడ్డితో కలిసి గాంధీ విగ్రహానికి పాదాభివందనం చేసి వినతిపత్రం అందజేశారు. మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్‌రెడ్డి, ధరావత్ యాకూబ్ నాయక్, బానోత్ మహేందర్, ఎడవెల్లి కృష్ణ, దొంతమల్ల గణేశ్, లకావత్ సురేశ్, కోల నారాయణ, పొన్నం యాకయ్య, జుమ్మిలాల్, దిండిగాల్ల వెంకన్న పాల్గొన్నారు. దేవరప్పుల మండలం సీతారాంపురంలో గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. మండల అధ్యక్షుడు తీగల దయాకర్, సీతారాంపురం గ్రామ అధ్యక్షుడు బస్వ వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశ్, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ కొత్త జలేందర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కుతాటి నర్సింహులు, నాయకులు తాటిపల్లి మహేశ్, ఖాసం, పాము మోహన్, గేమానాయక్, వీరాచారి, మేకల సంపత్, పైండ్ల రవి, బస్వ రమేశ్, యాఖూబ్ పాషా, నవీన్‌నాయక్, దేవా నాయక్, కాముని సత్తయ్య, గుంటి కొమురయ్య, వరికెల శివాజీ,కొమురయ్య, తునిక అబ్బయ్య, కూరాకుల కుమార్, బస్వ యాకన్న, అంజి, తొలుపునూరి గోవర్ధన్, హరీశ్ పాల్గొన్నారు. కొడకండ్లలో గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందే రామోజీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. జీసీసీ మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీనాయక్, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్ రావు, సీనియర్ నాయకుడు బాకీ ప్రేమ్‌కుమార్, పాలకుర్తి సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేశగాని సతీశ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా మంగ్యానాయక్, కుంచం హరీశ్, మహ్మద్ షన్నా, డీ మహేశ్, డీ రాజ్‌కుమార్, ఎం మల్లేశ్, ఎలికట్టే సోమన్న, కనకయ్య, వెంకన్న, సోమ్లా, లింగయ్య, బాలకిషన్, శోభన్, ఉపేందర్, శ్రీను, బాలజీ, రణదీర్, నరసింహస్వామి, రాజన్న, యాదగిరి, శ్యాం, అంజయ్య పాల్గొన్నారు. జఫర్‌గఢ్‌లో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. మండల అధికార ప్రతినిధి పెంతల రాజ్ కుమార్, మాజీ ఎంపీటీసీ యార సోమిరెడ్డి, మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ నజీర్, యూత్ అధ్యక్షుడు కర్నాకర్, సాంగపురం శ్రీధర్, ఇల్లందుల రాజు, కొంతం నగేశ్, రాజు పాల్గొన్నారు. రఘునాథపల్లిలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి, మాజీ ఎంపీపీ వై కుమార్‌గౌడ్, కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్, యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీశ్‌గౌడ్, నాయకులు నూనెముంత యాకస్వామి, బండి కుమారస్వామి, ముక్క పరశురాములు, లోకుంట్ల సృజన్, ద్వావర యాకయ్య పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ : గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పీడీఎస్ బియ్యం పట్టివేత

కొడకండ్ల, జనవరి 30 : అక్రమంగా నిల్వచేసిన పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని గిర్నితండాకు చెందిన ధరావత్ సురేశ్ అక్రమంగా పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి నిల్వ చేసినట్లు సమాచారం అందుకున్న పోలీసులు గురువారం అతడి ఇంట్లో తనిఖీ చేసి, మూడు క్వింటాల బియ్యం గుర్తించారు. వెంటనే సీజ్ చేసి, అతడిని అదుపులోకి తీసుకున్నారు. సురేశ్‌ను విచారించగా ప్రజల వద్ద రూ.10 చొప్పున బియ్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పాడు. ఎస్సై రాజు మాట్లాడుతూ పీడీఎస్ బియ్యాన్ని ఎవరైనా అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గుడుంబా సరఫరా చేస్తున్న ఒకరి అరెస్టు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 30 : గుడుంబా సరఫరా చేస్తున్న ఒకరిని పోలీసులు అరెస్టు చేశారు. చిల్పూర్ మండలం యాపలబోడు తండాకు చెందిన బానోతు రమేశ్, అతడి తండ్రి చంద్రభాను ద్విచక్రవాహనంపై నాలుగు లీటర్ల గుడుంబాను తరలిస్తున్నారు. ఈ క్రమంలో మల్కాపూర్ రోడ్డులో ఎక్సైజ్ సిబ్బంది గురువారం రూట్ వాచ్ నిర్వహిస్తూ వారిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా గుడుంబాతో పాటు బైక్‌ను సీజ్ చేసి, బానోత్ రమేశ్‌ను అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ భాస్కర్‌రావు తెలిపారు. తనిఖీల్లో సుధామాధురి, శ్రీనివాస్, దస్తగిరి, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న బంగారు ఆభరణాల అప్పగింత

జనగామ చౌరస్తా, జనవరి 30 : కారులో పోగొట్టుకున్న బంగారు ఆభరణాలను బాధితులకు పోలీసులు అప్పగించారు. హైదరాబాద్‌కు చెందిన బొడ్డు దివ్య, రాజశేఖర్ దంపతులు గురువారం ఉదయం ఉప్పల్ రింగ్ రోడ్ నుంచి జనగామకు ఓ ప్రైవేట్ కారులో బంధువుల పుట్టిన రోజు వేడుకల కోసం వచ్చారు. ఈ క్రమంలో నాలుగు తులాల బంగారు ఆభరణాలు కలిగిన బ్యాగును కారులో మర్చిపోయారు. వెంటనే స్థానిక పీఎస్‌లో బాధితులు ఫిర్యాదు చేయగా సీఐ దామోదర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై భరత్‌తో పాటు క్రైమ్ సిబ్బంది కరుణాకర్ కారును ఒక గంటలోనే వెతికి పట్టుకున్నారు. అనంతరం బాధితులకు సంబంధించిన బంగారు ఆభరణాలను తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా జనగామ అర్బన్ పోలీసులకు బాధితులు దివ్య, రాజశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

బాధితులకు బంగారు ఆభరాణాన్ని అప్పగిస్తున్న జనగామ అర్బన్ సీఐ దామోదర్‌రెడ్డి

టీఎన్జీవోస్ డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తదితరులు

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

జనగామ చౌరస్తా, జనవరి 30 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో గురువారం ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ముఖ్యఅతిథిగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, విశిష్ట అతిథిగా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ హాజరై వివిధ శాఖలకు చెందిన 227 మంది ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి అంకిత భావంతో ప్రజలకు ఉత్తమ సేవలందిస్తే ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో మాధురీ కిరణ్ చంద్రషా, డీపీవో స్వరూప, డీఆర్డీవో వసంత, బీసీ సంక్షేమశాఖ అధికారి రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీలత, కలెక్టరేట్ ఏవో మన్సూరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ డైలీ ఆవిష్కరణ

కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో టీఎన్జీవోస్ జిల్లా శాఖ 2025 డైరీని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అర్హులకు అందించడంలో ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు. అనంతరం పశు సంవర్ధక ఫోరం, వ్యవసాయశాఖ వారి డైరీలను కూడా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ ఖాజా షరీఫ్, పెండెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి రవీందర్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్

కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. జిల్లా కేంద్రంలోని ధర్మకంచ జడ్పీ హైస్కూల్‌లో 'జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన' కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుష్టు వ్యాధి నిర్మూలనకు గాంధీ కృషి చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం జడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన వసతులను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ మల్లికార్జున్‌రావు, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, భాస్కర్, వైద్యులు స్వర్ణ కుమారి, శ్యామ్ కుమార్, హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరిది రాక్షస పాలన

- కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం
- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

జనగామ చౌరస్తా, జనవరి 30 : స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే అతడిని విడుదల చేయాలని రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం యశ్వంతాపూర్ బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా దళిత దొర, కల్ నాయక్ కడియం శ్రీహరి రాక్షస పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. 1994 నుంచి 2004 వరకు టీడీపీ మంత్రిగా కడియం పనిచేసిన సమయంలో ప్రశ్నించే వారిపై కక్షసాధింపులు, వేధింపులు, అక్రమ కేసులు, ఎన్‌కౌంటర్లు చేయించిన ఘటనలు అనేకం ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో ప్రస్తుతం ఇదే విధానాన్ని కడియం మళ్లీ అవలంబిస్తున్నాడని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల చెమట చుక్కలతో ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి వారందరికీ నమ్మక ద్రోహం చేసి, అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీలో చేరాడన్నారు. బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి, తన ఎమ్మెల్యే పదవికి కడియం రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీ బీఫాంపై ఎమ్మెల్యేగా గెలుపొందాలని ప్రజాస్వామ్యయుతంగా ప్రశ్నించిన కేశిరెడ్డి మనోజ్‌రెడ్డిపై కక్షసాధింపు చర్యలు చేపడుతున్నాడన్నారు. అక్రమ కేసులు పెట్టించి అరెస్ట్ చేయించాడని ఆరోపించారు. ఆరు నెలల్లో ఆరుగురిపై కడియం తన అనుచరులతో అక్రమ కేసులు పెట్టించి, రాక్షస ఆనందం పొందుతున్నాడని విమర్శించారు. కడియం గెలుపు కోసం క్రియాశీలకంగా పనిచేసిన కేశిరెడ్డి మనోజ్‌రెడ్డిని కూడా అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు. అతడిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కడియం నియోజకవర్గ ప్రజల ఉసురు పోసుకుంటుండని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులను కూడా ఇప్పటి వరకు పూర్తి చేయలేదన్నారు. శ్రీపతిపల్లికి చెందిన తన అనుచరులతో మనోజ్‌రెడ్డిపై పెట్టించిన అక్రమ కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్‌రెడ్డి ఇష్టవచ్చినట్లు మాట్లాడుతున్నాడని అతడిపై సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులు నాట్లు వేసుకునే సమయంలో రైతు బంధు ఇస్తే, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడే రైతులకు రైతు భరోసా అంటూ కాలయాపన చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. సమావేశంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, మాజీ ప్రజాప్రతినిధులు మారపాక రవి, చౌదరిపల్లి శేఖర్, గండి యాదగిరి, తిరుమల్‌రెడ్డి, కనకం గణేశ్, ముసిపట్ల విజయ్ పాల్గొన్నారు.

పాపయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాపయ్య మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు

పాలకుర్తి, జనవరి 30 : మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన తాడేం పాపయ్య మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం దర్దేపల్లిలో పాపయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పాపయ్య కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఎర్రబెల్లి హామీ ఇచ్చారు. పాపయ్య కుమారుడు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గ్రామ రైతు కోఆర్డినేటర్ తాడేం రవి, సోమయ్యను ఓదార్చారు. ఆనంతరం మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రాజు కూడా పాపయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ సర్పంచ్ ఇమ్మడి ప్రకాశ్, కడుదుల కర్ణాకర్‌రెడ్డి, పాము శ్రీనివాస్, గాదేపాక శ్రీనివాస్, జలగం ఆంజయ్య, వెల్పుల సోమనర్సయ్య పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి

జఫర్‌గఢ్, జనవరి 30 : మండలంలోని తిమ్మాపూర్ శివారు వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ తిమ్మాపూర్ శివారు వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైరును ఆరు నెలల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని, దీనిపై ఏఈ, ఏడీలకు ఫిర్యాదు చేస్తే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. నెలలు గడుస్తున్నా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని సోమయ్య డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతులు యాతం సమ్మయ్య, బక్కం సతీశ్, సీపీఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, నాయకులు సుధాకర్, నాగయ్య తదితరులున్నారు.

చిల్పూరు హుండీ ఆదాయం రూ.7.54లక్షలు

చిల్పూరు, జనవరి 30 : చిల్పూరు శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. గత ఏడాది సెప్టెంబర్ 24 నుంచి జనవరి 30 వరకు రూ.7,54,080 ఆదాయం వచ్చినట్లు ఈవో లక్ష్మీప్రసన్న తెలిపారు. అలాగే, మిశ్రమ వెండితో పాటు 163 అమెరికా డాలర్లు, 20 యూరోస్ వచ్చినట్లు పేర్కొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ధర్మకర్తల మండలి సభ్యులు గోళి రాజశేఖర్, వేముల వెంకటేశ్వర్లు, గణగోని రమేశ్, కొలిపాక రాజు, దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు భువనగిరి డివిజన్ అధికారి వెంకటలక్ష్మి, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సరుకులు అందజేత

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 30 : డివిజన్ కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన తాటికొండ ఆగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు గురువారం పరామర్శించారు. ఆర్థికసాయంతోపాటు నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో గాదె అశోక్, తాటికొండ సున్నం యాదగిరి, సింగపురం కిట్టు, తాటికొండ(సున్నం) యాదగిరి, సింగపురం బాబు పాల్గొన్నారు.

మనస్తాపంతో ఒకరి ఆత్మహత్య

లింగాలఘనపురం; జనవరి 30 : మనస్తాపంతో ఒకరు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన వనపర్తిలో జరిగింది. ఎస్సై బండి శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం.. వనపర్తికి చెందిన కౌడి యాదయ్య(50) తాగుడుకు బానిసయ్యాడు. ఈ విషయంలో కుటుంబ సభ్యులు నిలదీయడంతో మనస్తాపం చెందిన యాదయ్య బుధవారం పురుగుల మందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

గుండెపోటుతో యువకుడి మృతి

ప్రవీణ్(ఫైల్)

చిల్పూరు, జనవరి 30 : గుండెపోటుతో యువకుడు మృతిచెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన వంగ ప్రవీణ్(33) డ్రైవింగ్ పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. గురువారం ఉదయం ఇంట్లోనే హఠాత్తుగా గుండెపోటు రావడంతో మృతిచెందాడు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

పౌర హక్కులను వినియోగించుకోవాలి

బచ్చన్నపేట, జనవరి 30 : ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవాలని తహసీల్దార్ ప్రకాశ్‌రావు సూచించారు. గురువారం మండలంలోని బసిరెడ్డిపల్లిలో పౌరహక్కుల పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాస